...మేశ్ శెట్టిని సత్కరిస్తున్న నాయికలు



డాక్టర్ కామినీరావు, ప్రమోదాదేవి తదితరులతో కిరణ్ బేడీ



ప్రతిభావంతులకు సత్కారపత్రాన్ని అందిస్తున్న కిరణ్ బేడీ

## నిరంతరం శ్రమిస్తే..

# మహిళా శక్తి అనంతం

**బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే :** మహిళలను ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉంటారని పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ పేర్కొన్నారు. బెంగళూరులోని భారతీయ విజ్ఞాన సంస్థ (ఐఐఎస్‌సీ)లో ఆదివారం నిర్వహించిన 'వరల్డ్ కాంగ్రెస్ ఆన్ ఉమెన్-2019' సదస్సును ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఓపిక, శ్రద్ధతో పని చేయడమే మహిళల విజయానికి కారణమని అభిప్రాయపడ్డారు. సదస్సులో వివిధ రంగాలకు చెందిన మహిళలు కిరణ్ మజుందార్‌షా, రాణి ప్రమోదాదేవి, డాక్టర్ కామినీరావు, డాక్టర్ అనూరాధ, డాక్టర్ రాజేశ్వరి, సునంద భాగి తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన మహిళలను కిరణ్ బేడీ సత్కరించారు.